క్లుప్తంగా

లయన్స్ క్లబ్ ప్రతినిధులకు అవార్డులు


పరశురాములు


శ్రీనివాస్

జనగామ: లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ చైర్మన్ 320ఎఫ్ జిల్లా పూర్వ గవర్నర్ లయన్ కన్న పరశురాములు, ఎల్‌సీఐఎఫ్ విభాగం జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించిన శ్రీరాం శ్రీనివాస్ అవార్డులకు ఎంపికయ్యారు. బుధవారం వారు ఇక్కడ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతి బీభత్సాలు, ఇతర సేవా కార్యక్రమాల కోసం ఎల్‌సీఐఎఫ్ సంస్థకు గత ఏడాది 320ఎఫ్ జిల్లా నుంచి రూ.45,135 అమెరికన్ డాలర్లు విరాళం సేకరించి అందించడం జరిగిందన్నారు. ఇటీవల బంగ్లాదేశ్ దేశం ఢాకా నగరంలో జరిగిన ఇండియా సౌత్ ఆసియా మిడిల్ ఈస్ట్ దేశాల సమ్మేళనంలో మెడల్స్ అందించగా, ఈ నెల 21న హైదారాబాద్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో తమకు ప్రదానం చేస్తారన్నారు. జిల్లా గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వర రావు, జిల్లా వైస్ గవర్నర్లు కుందూరు వెంకట్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, తదితర పూర్వ జిల్లా గవర్నర్లు అభినందనలు తెలిపారు.

అసెంబ్లీలో తీర్మానం చేయాలి



జనగామ రూరల్: కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురామ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. జాతీయ సలహాదారుడు ఆళ్ల రామకృష్ణ, వీరస్, చేతురబజ్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్‌పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఘన్‌పూర్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె కోరారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది పని తీరు, విధుల నిర్వాహణపై ఎస్సై కంకల సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టరాదని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. విధుల పట్ల అంకితభావంతో పని చేయాలన్నారు. సీఐ సాయిరమణ, కానిస్టేబళ్లు బధే రాజు, నర్సిరెడ్డి, నాగేష్, అనిల్, జమాల్, భానుచందర్, కరుణాకర్ ఉన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

చిల్పూరు: మండలంలోని లింగంపల్లిలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ తీగల మహేందర్ తెలిపారు. పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు బుధవారం పీఆర్ ఏఈ సురేష్, జాతర మాజీ చైర్మన్ మోతె శ్రీనివాస్, చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ మూల నాగరాజుతో కలిసి జాతర ప్రాంగణంలో భక్తులకు కల్పించే సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం మల్కాపూర్‌లో మృతి చెందిన రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు ఎడవెల్లి మల్లారెడ్డి, నారాయణరెడ్డి, గాజుల రజని, యాదవరెడ్డి ఉన్నారు.

చర్య తీసుకోవాలి

జనగామ రూరల్: వైకుంఠధామం ద్వారంపై రాసిన పేర్లను తొలగించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని బండ రాములు కోరారు. పెంబర్తి గ్రామానికి చెందిన రాములు తన తల్లిదండ్రులు బండ బీరప్ప–లక్ష్మి జ్ఞాపకార్థం వైకుంఠధామం ద్వారాన్ని నిర్మించి పేర్లను పెయింట్‌తో రాయించాడు. కాగా, గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రెండు రోజుల క్రితం పేర్లను తొలగించారు. గమనించిన రాములు సందర్శించి సర్పంచ్, జీపీ సిబ్బందిని ప్రశ్నించారు. దీంతో బుధవారం సర్పంచ్ అంబాల ఆంజనేయులు పరిశీలించి శాశ్వతపరిష్కారానికి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ మూల రవి, వార్డు సభ్యులు రేపాల కోటేశ్వర్ రావు, గోలుసుల గద్దర్,అంబాల శంకర్,సంకటి ఎల్లయ్య, జహీర్, పెద్ద సంపత్, భాస్కర్, శీలం కొండల్‌రెడ్డి, బండ శ్రీను పాల్గొన్నారు.

చిల్పూరు సంతలో సౌకర్యాలు కరువు

- కూరగాయల అమ్మకాల్లో రైతులకు ఇబ్బందులు
- ఏమరుపాటుగా ఉంటే కోతుల పాలు
- షెడ్లు వేయించాలని వ్యాపారుల వేడుకోలు


చెట్ల కింద నిర్వహిస్తున్న కూరగాయల సంత

చిల్పూరు : మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంగడి నిర్వహిస్తారు. ముఖ్యంగా రైతులు పండించిన కూరగాయలతో పాటు పశువులు, గొర్రెలు, మేకలతో పాటు వ్యవసాయం చేసుకునే రైతులకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులు ఈ సంతలో లభిస్తాయి. కానీ ఇక్కడికి వారానికి ఒక్కసారి వచ్చి వ్యాపారం చేసుకునే వ్యాపారులకు సరైన వసతి సౌకర్యాలు లేవు. ఏమరు పాటుగా ఉంటే కూరగాయలు కోతుల పాలు కావా ల్సిందే. ఇక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నందున షెడ్లు వేయించాలని కోరుతున్నారు.

గిరాకీ కన్నా కోతుల బాధే ఎక్కువ



ప్రతి ఆదివారం తీసుకొచ్చే కూరగాయలకు మంచి గిరాకీ ఉన్నా కోతుల బాధ ఎక్కువగా ఉంది. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని ఆపుకోవాల్సి వస్తోంది. షెడ్లు లాంటిది ఉంటే ఈ బాధ నుంచి ఉపశమనం పొందవచ్చు.

– ప్రమీల, కూరగాయల వ్యాపారి

నీటితొట్లు నిర్మించాలి



పశువుల అమ్మకాలు, కొనుగోలు కోసం దూర ప్రాంతాల నుంచి వివిధ వాహనాల్లో తీసుకొస్తాము. ఇక్కడ వాహనాల నుంచి వాటిని దించేందుకు గద్దెలు లేవు. అలాగే పశువులకు నీరు తాగించేందుకు నీటి తొట్లు నిర్మించాచాలి.

– మల్లయ్య, పాడి రైతు

తిరుమలనాథస్వామికి పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: ధనుర్మాసం సందర్భంగా ఘన్‌పూర్ తిరుమలనాథస్వామి దేవాలయంలో ప్రతీరోజూ పూజలు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రధాన పూజారి కలకోట రామానుజచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోయుక్తంగా పూజలు చేపట్టారు. ధనుర్మాసం కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచే వేంకటేశ్వరస్వామి దేవాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలు, పూజలు జనవరి 14వరకు కొనసాగుతాయన్నారు. ఈనెల 23న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం, ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న బీరెడ్డి జార్జ్‌రెడ్డి

తరిగొప్పుల: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల యాదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందింది. కాగా, బాధిత కుటుంబసభ్యులను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బీరెడ్డి జార్జ్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. దహన సంస్కారాల నిమిత్తం గ్రామస్తులు రూ.60 వేలు, బీరెడ్డి జార్జ్‌రెడ్డి రూ.10 వేల నగదును బాధితకుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లపు రాజు, ఉప సర్పంచ్ అల్లిబిల్లి మహేందర్, తుపాకుల సంపత్, ఎనుగుల సమ్మయ్య, బెల్లం అనిల్, నిడిగొండ ప్రభాకర్, బెల్లపు వెంకటయ్య, తరాల సమ్మయ్య, శెట్టి సదయ్య, జోడుముంతల నర్సయ్య, అంజయ్య, కిష్టయ్య, ఐలయ్య, ఆంజనేయులు అయోధ్య తదితరులు ఉన్నారు.

పార్లమెంట్ ముట్టడి విజయవంతం


ఢిల్లీలో జనగామ యూత్ కాంగ్రెస్ నాయకులు


పార్లమెంట్ ముట్టడిలో ఉపేందర్‌రెడ్డి తదితరులు

జనగామ: కేంద్ర ప్రభుత్వం గతంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెర వేర్చాలని కోరుతూ తలపెట్టిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. ఆయన వెంట రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, ధరవత్ రాజేష్ నాయక్, అనిల్ గౌడ్, కమలాకర్, హరీష్, హరికృష్ణ, గొలుసుల దుర్గాచలం, రాజు తదితరులు ఉన్నారు.

ఎంపీల సస్పెన్షన్ సరికాదు

బచ్చన్నపేట: పార్లమెంట్‌లో ఎన్నడూ లేని విధంగా కొత్త పద్ధతిని బీజేపీ ప్రభుత్వం అంలంభిస్తోందని, ప్రశ్నించే ప్రతీ ఎంపీని సస్పెన్షన్ సరికాదని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చల్ల ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. జాతీయ యూత్ కాంగ్రెస్ మీడియా ప్రెసిడెంట్ వరుణ్ పాండే, ఆల్ ఇండియా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ చేతన్‌జీ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యువసేన రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మీడియా చైర్మన్ శైలేందర్ తదితరులు ఉన్నారు.

పాలకుర్తి: పార్లమెంట్ ముట్టడిలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రాజేశ్, మాదాసు హరీశ్, బిసు హరికృష్ణ పాల్గొన్నారు.

ఆలయ స్థలాన్ని పరిరక్షించుకుంటాం..


నిరసన తెలుపుతున్న గౌడ కులస్తులు

చిల్పూరు: సర్వే నంబర్ 79లోని రేణుక ఎల్లమ్మ ఆలయ స్థలం ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించుకుంటామని గౌడ సంఘం నాయకులు అన్నారు. చిన్నపెండ్యాల జాతీయ రహదారి పక్కన ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయానికి సంబంధించిన 6 గుంటల భూమిని గ్రామానికి చెందిన గుంపుల సంపత్ రెడ్డి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని బుధవారం గౌడ సంఘం, ఇతర కులాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉమసమ్మయ్య, సంఘం నాయకులు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, జగన్నాథం, ప్రవీన్, వెంకటయ్య, బుచ్చయ్య, మొగిళి, పూజరి రామ్మోహన్, లక్ష్మీనారాయణ, గట్టురవి, వినోద, దేవమ్మ, అనసూర్య, రేణుక సుగుణమ్మ పాల్గొన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్ వారికి సంఘీభావం తెలిపారు.

కేంద్ర పథకాలపై అవగాహన


మాట్లాడుతున్న మేనేజర్ గురుప్రీత్ సింగ్

బచ్చన్నపేట: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు వినియోగించుకోవాలని ఏపీజీవీబీ మేనేజర్ గురుప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని కట్కూర్, గోపాల్‌నగర్ గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ప్రజలకు కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పథకాలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి, సురక్ష భీమా, రైతు బీమా భరోసా, సురక్షితమైన తాగు నీరు లాంటి పథకాలపై మానిటర్‌లో చూపిస్తూ వివరించారు. అలాగే దేశ ప్రధానమంత్రి మోదీ సందేశాన్ని కూడా వినిపించారు. సర్పంచ్‌లు మూసిని సునీత, పర్వతం మధుప్రసాద్, పంచాయితీ కార్యదర్శి కవిత, ప్రశాంత్ ఆచార్య, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందిర సహకారంతో అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న రామకృష్ణ

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎం రేవంత్‌రెడ్డి ఆశీర్వాదం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర సహకారంతో ఘన్‌పూర్ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ ఎంపీ స్థానం ఆశిస్తున్న పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసి వారితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ స్థానం కోసం ఆశిస్తున్నానని, అందరి సహకారం కావాలన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇందిర ద్వారానే పరిష్కారం అవుతాయని, సమస్యలుంటే పార్టీ నాయకులు ఇందిర దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పార్టీ అధిష్టానం అవకాశమిస్తే ఘన్‌పూర్ అభివృద్ధికి ప్రత్యేక చొరవతో పనిచేస్తానన్నారు. నాయకులు కాసాని బొందయ్య, శ్రీనివాస్, సాంబయ్య, భాస్కర్, ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉత్తమ ఫలితాలు సాధించాలి

కొడకండ్ల: కష్టపడి బాగా చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలువాలని మహాత్మాహెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు, ఎంపీఐ గంట రవీందర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలోని 25 మంది పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను ఆయన అందజేసి మాట్లాడారు. టీఎస్‌ఆర్‌ఎస్ ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్, ఇన్‌చార్జ్ ఎస్‌ఓ పేరం శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

జఫర్‌గఢ్: స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా నాయకులు అన్నెబోయిన భిక్షపతి, మంచాల ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతీ పంచాయతీని కాంగ్రెస్ కైవసం చేసుకోవాలన్నారు. నాయకులు మేర్గు ఎల్లగౌడ్, మర్రి రమేష్, తాటికాయల రాజేందర్, నాగరాజు, కలకోట అనిల్ పాల్గొన్నారు.

ఆరోపణలు సరికాదు

బచ్చన్నపేట: తీర్మానాలు లేకుండా నిధులను డ్రా చేస్తున్నారని తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని మండలంలోని పోచన్నపేట పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కావాలని కొందరు వార్డు సభ్యులు తనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ ఎజెండాలో, హాజరు రిజిస్టర్‌లో మాత్రమే వార్డు సభ్యుల సంతకాలు ఉంటాయని, తీర్మానం పుస్తకంలో ఉండవన్నారు. ప్రతీ నెల మండల, జిల్లా స్థాయి అధికారులు యాప్ ద్వారా నిధుల మంజూరు, ఖర్చుల వివరాలు, సభల తీర్మానాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. ఇప్పటి వరకు తను ఎలాంటి అక్రమాలు, అవకతవకలకు పాల్పడలేదని ,తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహం టోపీ, కత్తిని ధ్వంసం చేసిన నిందితులను గుర్తించి శిక్షించాలని హిందూ సంఘాలు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారు సీఐ రాజుకు ఫిర్యాదు చేశారు. నాగరాజు, సదానందచారి, గణేష్, అరవింద్, సందీప్‌కుమార్, శరత్, రజనీకార్ పాల్గొన్నారు.

కొబ్బరికాయల విక్రయానికి వేలం

లింగాలఘణపురం: ఈ నెల 23న జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో కొబ్బరి కాయలు విక్రయించుకొనేందుకు వేలం నిర్వహించనున్నట్లు ఈఓ శేషుభారతి తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు వేలం హక్కు ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే వారు రూ.50వేలు ధరావత్తు చెల్లించాలని కోరారు.

ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

జనగామ రూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సవరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు ఎం.అనిల్ కోరారు. ఈ మేరకు బుధవారం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు ఉన్న మహిళలకే బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించాలన్నారు. ఉచిత ప్రయాణంతో ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారిని ఆదుకునేందుకు నెలకు రూ.3,000 ఆర్థికసాయం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కమలాకర్, పర్శరాములు, కర్ణాకర్, వనిత, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లుకు చెందిన సొంటిరెడ్డి మల్లారెడ్డి దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్టీ బృందంతో కలిసి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య తదితరులు ఉన్నారు.

లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి

బచ్చన్నపేట: అర్హులు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండలంలోని పోచన్నపేట సర్పంచ్ గట్టు మంజుల అన్నారు. బుధవారం జీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లేబర్ కార్డు నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డు, తక్కువ ఆదాయం కలిగి ఉన్న వారు అందరూ లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లేబర్ కార్డుతో చాలా ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు.

ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

కొడకండ్ల: బడీడు పిల్లలంతా బడిబయట ఉండొద్దని, పిల్లలంతా చదువుకోవాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మొండ్రాయి కాంప్లెక్స్ హెచ్‌ఎం రజీయా భేగం అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం బుధవారం మొండ్రాయి కాంప్లెక్స్ పరిధిలో సీఆర్పీ కుంచం అనీల్ సర్వే నిర్వహించి నీలిబండతండ హబిటేషన్‌లోని బడిబయట ఉన్న విద్యార్థిని మొండ్రాయి ఉన్నత పాఠశాలలో చేర్పించాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం స్వామి తదితరులు పాల్గొన్నారు.

కు.ని. ఆపరేషన్లకు భయపడొద్దు

బచ్చన్నపేట: కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోవడానికి భయపడొద్దని మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పాలకుర్తి వైద్యాధికారి సర్జన్ రవి రాథోడ్ వెసెక్టమి ఆపరేషన్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే ఆస్పత్రిలో ట్యూబెక్టమీ ఆపరేషన్లు మహిళలకు నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సృజన, చారీ, సిద్దిసుదర్శన్‌రెడ్డి, జబ్బర్, ఫార్మాసిస్ట్ బొడ్డు శ్రీనివాస్, విజయ, లలిత, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్దేశిత పనుల పూర్తికి సహకరించండి

దేవరుప్పుల: ఊరూరా ఏటా నిర్దేశించిన ఉపాధి హామీ పనుల పూర్తి కోసం కూలీలు సహకరించాలని ఎంపీడీఓ ఉమామహేశ్వర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంతోపాటు ముస్‌హాడ్ తదితర గ్రామాల్లో నర్సరీలను సందర్శించిన అనంతరం ఇతర పనులకు వెళ్తున్న పలువురు కూలీలతో మాట్లాడారు. సర్పంచ్‌లు రమాదేవి, మధు, వెంకన్న, వాణిశ్రీ, వెంకటేశ్వర్లు, యాకన్న ఉన్నారు.

మినీ క్రిస్మస్ వేడుకలు

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో విద్యార్థులు చిత్ర ప్రదర్శన ద్వార మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కళా ప్రదర్శన చేయించారు.

నిత్యావసరాల అందజేత



పాలకుర్తి: మండలంలోని లక్ష్మీనారాయణపురంలో అనారోగ్యంతో మద్దికుంట్ల చంద్రయ్య మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ సభ్యులు బుధవారం 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా దాత చిదిరాల (గడ్డం) శ్రీనివాస్‌కు ట్రస్టు సభ్యులు కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న సర్పంచ్ రవీందర్‌రెడ్డి

బచ్చన్నపేట: గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని మండలంలోని నారాయణపురం సర్పంచ్ మాసపేట రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని జీపీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ఇంటి, నల్లా పన్నులను సకాలంలో చెల్లిస్తేనే గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి దేవీ ప్రసాద్, వార్డు సభ్యులు, కారోబార్ ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందజేస్తాం


మాట్లాడుతున్న జగదీష్‌చందర్‌రెడ్డి

రఘునాథపల్లి: అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీలను అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, బానాజీపేటలో బుధవారం గ్రామ శాఖ అధ్యక్షుడు సాంబమూర్తి, కృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలందరూ ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, కావటి భాస్కర్, అరవింద్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సోమనాదం, కృష్ణ, యాదగిరి, రాజయ్య, ఎల్లేష్, నాగేష్, అంజనేయులు, రామచంద్రం, శ్రీను పాల్గొన్నారు.

శిథిలావస్థలో అతిథి గృహం


శిథిలావస్థలో ఉన్న ఆర్ అండ్ బీ అతిథి గృహం

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరుకుంది. గతంలో నిజాం నవాబుల కాలంలో ఎకరం స్థలంలో నిర్మించిన అతిథి గృహం మూత పడి పెచ్చులూడి కూలిపోతోంది. అతిథి గృహంలో గత నాలుగు సంవత్సరాల వరకూ ఏ నాయకులు, అధికారులు వచ్చినా ఇక్కడ బస చేసి తమ పనులను ముగించుకొని వెళ్లేవారు. అతిథిగృహంలో ఆర్ అండ్ బీ శాఖ అటెండర్‌ను నియమించడంతో ప్రతి రోజు శుభ్రం చేసేవారు. కానీ ప్రస్తుతం అటెండర్లు లేక పోవడం, అధికారులు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరింది. అతిథి గృహం ఖాళీ స్థలంలో కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేస్తూ చుట్టు పక్కల మల, మూత్రాలను విసర్జిస్తుండడంతో కంపు కొడుతోంది. పాత భవనాన్ని కూల్చి నూతన బిల్డింగ్‌ను నిర్మించి అటెండర్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

షాపింగ్‌మాల్ నిర్మించాలి..



జనగామ–ఆలేరు పట్టణాల రోడ్డులో ఆర్ అండ్ బీ అతిథి గృహం ఒక ఎకరం స్థలంలో ఉంది. ఈ స్థలంలో షాపింగ్ మాల్ నిర్మించి కిరాయికి ఇస్తే రూ.లక్షల కిరాయి వస్తుంది. అలాగే చుట్టు పక్కల ప్రజల ఇబ్బందులు తీరుతాయి. సంబంధిత అధికారులు వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టాలి.

– సద్ది సోమిరెడ్డి, బచ్చన్నపేట